
# గులాబీ

## సింహ ప్రసాద్



**శనివారం కావడంతో బ్యాంకులో రష్‌గా ఉంది. నా సేవింగ్స్ బ్యాంక్ కౌంటరు మరీనూ. చెక్కులు తీసుకుంటూ టోకెన్లు ఇస్తూ పాస్ బుక్కుల్లో ఎంట్రీలు వేస్తూ చాలా బిజీగా ఉన్నాను.**

ఓ ఖాతాలో చెక్కుకి సరిపడా నిల్వలేదు. సర్రున కోపం వచ్చింది. గట్టిగా టోకెన్ నెంబర్ని పిలిచాను. ఒకావిడొచ్చింది.

"ఎకౌంట్లో బాలన్స్ లేకుండా చెక్కు ఎందుకిస్తారు మా ప్రాణం తియ్యడానిగ్గాకపోతే. టోకెన్ ఇలా ఇవ్వండి" అని చెక్కు విసిరేస్తూ విసుక్కున్నాను.

"సారీ అండీ. మొన్న ఓ చెక్కు కలెక్షన్‌కి ఇచ్చాను. అది జమ పడిందేమోననుకుని..."

అనవసరంగా కోప్పడ్డానన్పించి కించిత్తు ఫీలవుతూ "చెక్కు ఎప్పుడిచ్చారూ" అనడుగుతూ ఆమె వంక చూశాను.

కళ్ల జోడు వెనుకనున్న కళ్లు ఎంతో పరిచిత మైనవిగా అన్పించి పరిశీలనగా చూశాను.

"మైగాడ్ ! రోజీ - మీరా?" థ్రిల్లింగ్‌గా ఫీలవుతూ అడిగాను.

"అరె నువ్వు... థాంక్ గాడ్... నువ్వేనా? అవునూ. మీద పడి కరిచెయ్యడం ఎప్పుడు నేర్చుకున్నావ్?"

నవ్వేశాను కాస్త గట్టిగానే. "పని ఒత్తిడి... మీకు తెలీందేముంది. ఎక్కడుంటున్నారు? ఏం చేస్తున్నారు?"

"ఇక్కడే కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తు న్నాను."

ఇంకేదేదో అడగబోయాను గాని మిగతా ఖాతాదారులు అసహనంగా చూస్తూండటం గమనించి ఆగిపోయాను.

"ఈ చెక్కు పాసయ్యేట్లు చూడగలవా? డబ్బు చాలా అవసరం."

"వన్ మినిట్ !"

ఎక్కౌంటెంట్‌కి చెప్పి క్రెడిట్ రిలీజ్ చేయించి చెక్కు పాస్ చేసి డబ్బిప్పించాను.

"చాలా థాంక్స్. నువ్వు లేకపోయుంటే చాలా ఇబ్బంది పడేదాన్ని."

"ఎడ్రస్సివ్వకూడదూ సరదాగా కలవ్వొచ్చు."

స్లిప్ మీద రాసిచ్చింది. 'డాడీ ఇక్కడే ఉన్నారు.'

"అలాగా. అయితే సాయంత్రమే వచ్చి కలుస్తాను."

"ఓకె !"

ఆమె వెళ్లి పోయింది. ఆమె ఎంత దాచాలని ప్రయత్నించినా ఆమె మెడలోని ఒంటి పేట గొలుసు నా దృష్టినుంచి తప్పించుకోలేక పోయింది.

అయితే రోజా....?!

గుండె ఝల్లుమంది. తనువు ఒక్కసారిగా

పులకరించింది.

అంత అదృష్టమా?

మనస్సు కాలేజీ హేపీడేస్‌లోకి పరుగెడుతోంటే కళ్లెం వేసి వెనక్కి లాగుతూ ఎలాగో ఆవాళ్టి పని తెములుృకున్నాను.

హోటల్లో లంచ్ చేసి ఇంటి కెళ్లాను.

ఇల్లంటే ఒక గది. ఒంటరి గది. నా మదిలాంటి గది. లేక గదిలాంటి మది నాది.

చొక్కా దండెం మీదకి విసిరేసి మంచాని కడ్డంగా పడ్డాను.

ప్చ్ - ప్రమాదంలో నాన్న చనిపోయేసరికి బంగారు భవిష్యత్తు తలక్రిందులై పోయింది.

కుటుంబ భారం నా భుజాల మీద పడటంతో యూనివర్శిటీ చదువుకి స్వస్తి చెప్పి ఉద్యోగపు వేటలో పడాల్సొచ్చింది. అదృష్టవశాత్తూ బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగం లభించింది. ఉన్న కొద్దిపాటి ఆస్తి పాస్తుల్నీ రూపాయలుగా కరిగించి అప్పూ సొప్పూ చేసి అక్క చెల్లెళ్లని అత్త వారిళ్లకి పంపేసరికి తలమీద వెండి తీగలు మెరవటం మొదలెట్టాయి.

చేసిన అప్పులు తీర్చడానికీ, వడ్డీలు కట్టడానికీ తను నానా ఇబ్బందీ పడ్డాడు గాని వాళ్లు మాత్రం బాగానే ఉన్నారు. అయినా తృప్తి పడ్డారా అంటే అదీ లేదు. ఏదొకటి లోటంటూ అలిగారు. నాన్న ఉంటే పెట్టుపోతలకి లోటు చేసేవాడా అని కంట తడి పెట్టారు. ఏమైతేనేం వచ్చినప్పుడల్లా ఏదోటి గుంజుకుపోతూనే ఉన్నారు. అయినా దెప్పటం మాననూ లేదు.

అంతే తప్ప తమ తోడబుట్టిన వాడు పెళ్లీ పెటాకుల్లేకుండా ఒంటరిగా మిగిలిపోయాడే అని ఒక్కనాడూ ఆలోచించలేకపోయారు.

ఎవరి పెళ్లి వాళ్లే కుదుర్చుకోవాల్సి వస్తే అంత కంటే దౌర్భాగ్యం మరేమీ ఉండదు. అయినా సిద్ధపడ్డాను. ఎన్నో సంబంధాలొచ్చాయి. నేను నోరు తెరవనక్కర్లేకుండానే నన్నూ, నా తెల్ల జుట్టునీ చూసి ఇబ్బందిగా మాట్లాడి వెళ్లిపోయేవారు.

పెళ్లి కావాల్సిన కుర్రాడంటే కుర్రాడనుకుని వస్తారు గాని నలభై ఏళ్ల నడి వయసు అనుకోరు కదా ఎవరూ.

ఏమైతేనేం కాలం దొర్లిపోతోంది తప్ప ఏదీ కలిసిరాక నా పెళ్లి గొంగళి వేసిన చోటే ఉండి పోయింది.

ఒక మిత్రుడి సలహా మేరకు వారం రోజుల క్రితమే వధువు కావలెను ప్రకటన ఇచ్చాను పేపర్లో. ఈ ప్రయత్నం ఎంత వరకూ సఫల మవుతుందో చూడాలి.

రోజా గుర్తొచ్చింది.

ఆమె ఊహే ఎంతో మానసోల్లాసం కలిగిస్తోంది. నిజానికి కాలేజీ రోజుల్లో ఆమె మూగ ఆరాధకుల్లో నేనూ ఒకడ్ని. అసలామె ప్రిన్సిపాల్ గారి అమ్మాయి కాకపోయి ఉంటే కుర్రాళ్లంతా ప్రేమ లేఖల్తో ముంచెత్తేసే వారు నిజంగా!

ఆమెతో పరిచయమే చాలా చిత్రంగా, గమ్మత్తుగా జరిగింది.

డిగ్రీ కాలేజీలో కొత్తగా చేరాను. రాగింగ్ కొంచెం తక్కువ మోతాదులోనే అయినా అక్కడా ఉంది.

సీనియర్స్ నన్ను గేటు దగ్గర నిలబెట్టి రకరకాల ప్రశ్నలు గుప్పించారు. వణుకుతూ సమాధాన మిచ్చాను.

ఇంతలో రోజా కాలేజీ కొస్తూ కన్పించింది.

"ఆ అమ్మాయిని చూసి గులాబీ మీద పాట పాడాలి. లేకపోతే ఇక్కడ్నుంచి క్లాస్ రూం దాకా దేకుతూ వెళ్లాలి. ఏం చేస్తావ్ మొదటిదా, రెండోదా?"

"మొ... మొదటిదే !"

"ఇంకేం గొంతు సవరించుకోవోయ్ మై డియర్ ఘంటసాల జూనియర్ !"

గులాబీ బాలలా ఉన్న ఆ అమ్మాయి హంసలా నడచి వచ్చింది.

"ఓహో గులాబి బాలా అందాల ప్రేమమాలా - నీ వారెవరో తెలుసుకో తెలుసుకో-" తడబడుతూ మధ్యలోనే చరణాలు మింగేసి పాడాను.

అంతా చప్పట్లు కొట్టారు.

హమ్మయ్యా అనుకుని లోపలికి పారి పోబోతుంటే ఆ అమ్మాయి పిలిచింది.

"నా పేరేంటో తెలుసా?"

"ఊహూ..."

"మరెందు కా పాట పాడేవ్??"

"వాళ్లు పాడమంటేనూ..."

"పాడేస్తావా? అయితే నేను చెప్పిన పని కూడా చెయ్యి."

బెదురుగా చూశాను.

"లేకపోతే ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేస్తాను. ఆలోచించుకో !"

"వద్దండీ మీరు చెప్పినట్టు చేస్తాను."

"వెళ్లి ఓ గులాబీ పువ్వు కోసుకొచ్చివ్వు."

గుండె గుభిల్లు మందొక్కసారే.

కాలేజీ ముందు పెద్ద గార్డెన్ ఉంది. ఎన్నో గులాబీ మొక్కలున్నాయి. మరెన్నో రకరకాల మొక్కలు అందంగా పెంచబడుతున్నాయి.

ప్రిన్సిపాల్ ఇతరత్రా ఏమోగాని పూల విషయంలో మాత్రం చండశాసనుడని కాలేజీలో అడుగు పెట్టకముందే తెలిసింది. ఆయన దేనికైనా క్షమిస్తాట్ట గాని ఒక్క పువ్వు కోసినా సహించడట. అందరి ముందూ నిలబెట్టి ఇన్సల్ట్ చేస్తాట్ట కూడా.

కిం కర్తవ్యం?

ఇటు గులాబీ సుందరి - అటు చండశాసనుడు.

అంతా నక్కి నక్కి చోద్యం చూస్తున్నారు. నాకు మాత్రం ప్రాణ సంకటంగా ఉంది. ఒళ్లంతా చెమటతో తడిసి ముద్దై పోతోంది.

"వెళ్తావా? నన్ను ప్రిన్సిపాల్ రూముకు వెళ్లమంటావా?"

"వె...వెళ్తాను..."

గబగబా వెళ్లి గబుక్కున ఓ గులాబీ పువ్వు గొంతు పిసక బోయి ఆగిపోయాను.

జంధ్యాలగారి గులాబి తల్లి గుర్తొచ్చింది. ఘంటసాల గొంతుతో 'మా గుండెల సూదులు గుచ్చి గుచ్చి ముడుచుకొందురు ముచ్చట తీర - అకటా దయలేని వారు మీ ఆడువారు..." అని విలపిస్తున్నట్టన్పించింది.

క్షణకాలం తటపటాయించి కళ్లు మూసుకొని ఓ పూవుని హత్యచేసి తలెత్తి చూసిన వాడినల్లా మ్రాన్పడిపోయాను.

బాల్కనీలో నిలబడి నా వంకే ఉరిమి చూస్తున్నారు ప్రిన్సిపాల్.

కాళ్లూ చేతులూ వణికి పోతోంటే లేడి పిల్లలా చూస్తూండిపోయాను. కొదమ సింహంలా ముందుకి రెండడుగులేసి "ఇటురా" అని సైగ చేశారాయన.

నా పై ప్రాణాలకి రెక్కలొచ్చాయి.

బిక్కచచ్చి వెనుదిరిగి చూశాను ఏదైనా సాయం

## నాట్యంపై ప్రేమెక్కువ



'ఆడపడుచు' చిత్రంలో ఆడపడుచుగా నటించి తెలుగు ప్రేక్షక హృదయాల్లో చెరగని, చెదరని ముద్ర వేసిన చంద్రకళకు నటన కన్నా నాట్యం పైనే ఎంతో మక్కువ. రెండో సంవత్సరం నుంచీ నృత్యంలో శిక్షణ పొందింది. అయిదు సంవత్సరాల వయసులోనే నృత్య ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకుంది. 1954లో గుంటూరులో కోర్టు ప్రారంభోత్సవ సందర్భంగా నృత్య ప్రదర్శన ఇచ్చి అందరి ఆశీర్వాదాలూ పొందింది. 1959లో మద్రాసులో అరంగేట్రం ఇచ్చింది. ఈ ప్రదర్శనకు ఉదయ శంకర్ అధ్యక్షత వహించారు. అపురూపంగా నర్తించే ఈ బాల నర్తకికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆనాడే చెప్పారు. అందుకే పేరు కోసం చిత్రాలలో నటించాల్సి వచ్చినా, చంద్రకళ నృత్య ప్రదర్శనలకే ఎంతో ప్రాముఖ్యాన్నిచ్చేది.

**సేకరణ : అట్లూరి శరత్ బాబు**

లభిస్తుందేమోనని.

ఆ అమ్మాయితో సహా అంతా బలిపశువుని చూసినట్టు చూస్తున్నారు.

తడబడుతూ బడతడుతూ అడుగులేస్తూ వేస్తూ ఆగాను.

నాకూ, ప్రిన్సిపాల్‌కీ మధ్య సెంటర్లో ఉన్న బుద్ధ భగవానుని విగ్రహం అభయ హస్తం చూపిస్తోంది.

కొండంత ధైర్యం వచ్చింది.

గట్టిగా నిశ్వసించి ఆత్మవిశ్వాసంతో అడుగులేస్తూ వెళ్లి బుద్ధదేవుని పాదాలచెంత గులాబీ నుంచి చేతులు జోడించాను.

నాకు తెలుసు అంతా మూర్ఛబోయి ఉంటారని.

కళ్లు తెరచి చూసేసరికి ప్రిన్సిపాల్ ప్రక్కన ప్రత్యక్షమై నా భుజం తట్టి మౌనంగా వెళ్లి పోయారు.

ఆ అమ్మాయి పరుగున నా దగ్గరి కొచ్చి "యూ ఆర్ గ్రేట్" అని అభినందించింది. అంతటితో ఆగలేదు. గబుక్కున నా చేయి అందుకుని ముద్దు పెట్టేసుకుంది.

అంతా నిశ్చల చిత్రాలయ్యారు. నేనైతే తూలిపడబోయి నిలదొక్కుకున్నాను.

ఒక టీనేజ్ అమ్మాయి నూనూగు మీసాల నూత్న యౌవనుణ్ని ముద్దు పెట్టుకుంటే, అనుభూతుల మధురాంబుధిలో నిలువునా ముంచేస్తే అతడి ఊహలు వేల మీద నడుస్తాయా? అతడి కలలకి సంకెళ్లుంటాయా? అతడిలో నిద్రాణంగా ఉన్న తలుపులన్నీ ఆవిర్లు చిమ్మకుండా ఉంటాయా?

ఉండవన్నది నా అనుభవం.

కొన్నాళ్లపాటు కాలేజీ హీరోనే అయ్యాను. అంత సంచలనం కలిగించిందా చిన్న సంఘటన. ఆమె డేషింగ్ నేచర్ అర్థమయ్యి, ఆమె ప్రిన్సిపాల్ గారమ్మాయి అని తెలిసీ ఆ సంచలనం మెల్లగా సమసిపోయింది.

కాని చానాళ్ల వరకూ నే నామెనీ, ఆమె తొలిముద్దునీ మరచి పోలేదన్నది అక్షర సత్యం!

ఆ సంఘటన ఇంతక్రితమే జరిగినట్టు కళ్ల ముందు కదిలింది. మనస్సుని ఉల్లాస పరచింది. మెదడుని చైతన్యంతో నింపింది. నా ఆలోచనా స్రవంతి దారిని మార్చింది. అంతేనా? కాదు. నా చేత ఆనంద నాట్యం చేయించింది కూడా.

రోజాని వెంటనే చూడాలన్న కోరికని నిగ్రహించుకోలేక బయల్దేరాను ఆమె రాసిచ్చిన చిరునామా పట్టుకొని.

ఎడ్రస్సు తేలిగ్గానే దొరికింది.

వారి దో చిన్న డాబా. చుట్టూ పూల తోట. ఇంటిముందు గ్రీన్ హౌస్ అన్పించే పొదరిల్లు. తోటలో రకరకాల పూల మొక్కలు. వాటిలో గులాజీ రకాలే హెచ్చు. నే నెన్నడూ చూడని



**డ్యూయల్**

"మన తరపున ప్రచారం చేసిన ఆ హీరో... ప్రతిపక్షం వాళ్లకీ ప్రచారం చేశాడు. కారణం అడిగావా?"

"అడిగానండి.. డ్యూయల్ రోల్ అంటున్నారు."

కె.వి. మధుసూదన రావు (కాకినాడ)

రకాలు నల్లవీ, ఎర్రవీ, తెల్లవీ గులాబీలున్నాయి.

గార్డెన్లో పేము కుర్చీలో కూర్చుని ఎటో చూస్తున్నారు ప్రిన్సిపాల్. ఒకప్పుడు సూట్‌లో పెద్ద పులిలా ఉండే ఆయనిప్పుడు ఖద్దరు చొక్కా, పంచ ధరించి పళ్లూడిన ముసలి పులిలా ఉన్నారు.

"నువ్వటోయ్ రారా. నీ గురించి రోజా చెప్పింది. నువ్వు చాలా పైకొస్తావనుకున్నాను. ఆఖరికి బ్యాంకు గుమాస్తాగా స్థిర పడ్డావన్నమాట. ఎన్ని తెలివి తేటలుంటే ఏం లాభం. మీ కాలం కుర్రాళ్లకి పట్టుదల లేదోయ్. ఎంతో సాధించాలి, ఉన్నత స్థితికి చేరుకోవాలన్న తపన, దీక్ష, కృషి లేకపోతే ఇదిగో ఇలాగే చేతులు కట్టుకుని నిలబడాల్సొస్తుంది!"

ఆయన ధోరణికి చిర్రెత్తు కొచ్చింది. ఆయన మా ప్రిన్సిపాల్ గనుక గౌరవం కొద్దీ చేతులు కట్టుకుని నిలబడ్డాను తప్ప మరో కారణం లేదు. తీవ్రంగా ప్రతిస్పందించాలన్న కోర్కెను బలవంతాన తొక్కి పెట్టాను.

ఇంతలో రోజా వచ్చింది టీ పాట్‌తో.

"నిలబడే ఉన్నావేం కూర్చో." ఆమె అంది.

చటుక్కున కూర్చున్నాను.

ప్రిన్సిపాల్ - కరెక్టుగా చెప్పాలంటే రిటైర్డ్ ప్రిన్సిపాల్ - కించిత్తు ఫీలైనట్టే ఉన్నారు. అసలే తెల్లగా ఉండే ఆయన మొహం కొంచెం ఎర్రబడింది.

"మీ రా బ్రాంచికి కొత్తగా వచ్చారా లేక లోపలింకో సెక్షన్లో పని చేస్తోంటే నేను గుర్తించలేక పోయానా?" రోజా అడిగింది కప్పుల్లో టీ పోస్తూ.

"సిటీలోని ఇంకో బ్రాంచి నుంచి ఈ మధ్యే ఈ బ్రాంచి కొచ్చాను. లేకపోతే ఎప్పుడో అప్పుడు కలిసే వాళ్లం."

"అబ్బ ఎన్నేళ్లయ్యిందో మనం కలిసి! అన్నట్టు మీకు ప్రమోషన్లు ఎక్కువగా ఉంటాయి కదా !"

"మా బ్యాంకు రెడ్ లోంచి ఇప్పుడిప్పుడే బయట పడుతోంది. ఈ ఏడాది తప్పకుండా ప్రమోషన్లుంటాయి. ఉంటే నాకొచ్చినట్టే !"

"సంధ్యావందనానికి టైమైంది" జనాంతికంగా అని లేచెళ్లి పోయారు ప్రిన్సిపాల్.

స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్నాం ఇద్దరం.

"మీలో చాలా మార్పు వచ్చేసింది. ఇది వరకు నవ్వుతూ నవ్విస్తూ పిల్ల సెలయేర్లా తుళ్లిపడుతూండే వారు. ఇప్పుడు నిండు నదిలా గంభీరంగా - ఏమైనా ఆ రోజులే వేరు."

"గుప్తుల కాలం స్వర్ణయుగం అని ఇప్పుడు చదువుకుంటే ఏం లాభం?!!"

అర్థం కాలేదు. ఆమె వంక చూశాను. తల దించుకుంది. అర్థమయ్యే సరికి గుండె గొంతులో అడ్డం పడింది. కాస్సేపటి దాకా మాట్లాడలేకపోయాను.

"ఇంకేం చేస్తున్నారు?"

"నీ వారెవరో తెలుసుకోమన్నావుగా మన తొలి కలయికలో. ఆ ప్రయత్నంలో ఉన్నాను." కళ్లు చిలిపిగా నవ్వినా గొంతు నిండా విషాదం!

"మీరూ, మీ వారూ ఎంతో ఉన్నత స్థితిలో ఉండి ఉంటారనుకున్నాను."

"అందుకే ఊహలకి రంగూ, రుచీ, వాసనా ఉంటాయంటారు."

"మీరు ఊఁ అంటే చాలు ఎగరేసుకు పోవడానికి రాకుమారులు క్యూ కట్టేవారు. అలాంటిదిలా ఎలా జరిగిందో అర్థం కావట్లేదు. మీరేమీ అనుకోనంటే..."

"అనుకోడానికేముంది. అదో కథ. అది గతం. దాని గురించి తర్కించుకోవడం అనవసరం. అయినా అడిగావు గనుక చెబుతాను. మా డాడీ తన మేనల్లుడి కిచ్చి పెళ్లి చేయాలని అతణ్ని బాగా చదివించారు. ఇంచుమించు చదువు ఖర్చంతా ఆయనే భరించారు. ఢిల్లీకి పంపి ఐఏయస్ కోచింగ్ ఇప్పించారు. రెండోసారి సెలక్టయ్యాడు. అంతవరకూ తెర వెనుక నున్న అతడి వాళ్లంతా తెర ముందు కొచ్చేశారు. అతడి హోదాకి తగ్గట్టు పెద్ద కట్నం ఇస్తేనే పెళ్లి జరుగుతుందన్నారు. ఆ అబ్బాయి ఐఏయస్ కదా - అయామ్ సేఫ్ అనుకుంటూ మౌనిలా ఉండిపోయాడు. డాడీ మరి మాట్లాడలేకపోయారు. ఆ కథ ముగిసి పోయింది. మరో కథ మొదలు పెడదామని పెద్ద పెద్ద సంబంధాల కోసం తిరిగారు. మెడలు నొప్పెట్టాయి. ఇంతలో తమ్ముడు..." ఆమె స్వరం వణికింది. కళ్లల్లో కన్నీటి పొర కదిలింది.

"ఏమయ్యాం దతడికి?"

"కర్ణాటకలో మెడిసిన్ చదువుతూనే మధ్య మధ్యలో ఎక్కడెక్కడికో పారిపోయేవాడు. వైరాగ్యపు వాసన తగిలిందో, మత్తు పదార్థాలకి అలవాటు పడ్డాడో తెలీలేదు. ఉన్నట్టుండి ఆత్మహత్య

చేసుకున్నాడు."

"చాలా పిటీయబుల్ థింగ్. కర్ణాటకలో చదువంటే డొనేషన్‌కీ, వాటికీ చాలా ఖర్చై ఉంటుంది."

"అవును. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో కొన్న ఈ ఇల్లొక్కటే మిగిలింది. లక్కీగా నా కిక్కడే కాలేజీలో జాబ్ రావడంతో ఇలా నిలబడగలిగేం."

"జాబ్ వచ్చాక త్వరగా మేరేజ్ సెటిల్ అయి ఉండాల్సిందే"

"అఫ్‌కోర్స్. డాడీకి చాదస్తం ఎక్కువ. గోత్రాలు, ఋషులు, జాతకాలు, హోదాలు, గౌరవాలు సమస్తమూ కుదరాలంటారు. అయినా డబ్బు గలగలల మోత ఎక్కువగా ఉంటే ఏదో దారి దొరికేది. అది లేకపోయేసరికి మిగిలిన వారి వెంటే పయనించక తప్పదుగా! నా గొడవకేం గాని నీ సంగతి చెప్పు. పిల్లలెంతమంది, మీ ఆవిడేం చేస్తుంది?"


తన ఉద్యోగ వివరాలు కూడా రాసి నచ్చితే స్వయంగా కలవమనీ ఇతరాలు మాట్లాడుకోవచ్చనీ పేర్కొంది.

ఒకప్పటి ప్రేయసి, చేతికి దక్కదనుకున్న ఆణిముత్యం తన చేయి అందుకోబోతోందా? తన కలల్ని నిజం చేస్తూ తనతో బాటు జీవితాంతం నడవబోతోందా? ఓహ్! ఎంతదృష్టం!

ఉత్సాహం, ఆనందం ఉప్పెనలా పొంగి వచ్చాయి. సంబరంగా ప్రభుదేవా కన్నా వేగంగా డాన్స్ చేశాను.

రోజా కన్నా ట్రిమ్‌గా తయారై బ్యాంక్‌కి వెళ్లి రోజాకి ఫోన్ చేశాను - అర్జంటుగా కలవాలని. వెంటనే రమ్మంది. బ్యాంక్‌కి శలవు పెట్టి కాలేజీకి వెళ్లాను. నన్ను చూస్తూనే బయటికొచ్చింది. కాలేజీ ప్రాంగణం దాటి సమీపంలోని ఓ ఇరానీ కేఫ్‌లో కూర్చున్నాం.

కేక్సూ బిస్కట్లు ఆర్డరిచ్చి జేబులోంచి ఆమె




"నా కథ మీ కథకి భిన్నమైనదైనా మీ స్థితిలోనే ఉన్నాన్నేనూ. ఇనెలిజిబుల్ బాచిలర్ని. వస్తాను." మరి కూర్చోలేక చక్కావచ్చేశాను.

★ ★ ★

పత్రికాఫీసు నుంచి పోస్టొచ్చింది. నా వివాహ ప్రకటనకి పద్నాలుగు అప్లికేషన్లు వచ్చాయి. ఒక్కొటే పరిశీలిస్తూ కూర్చున్నాను.

విడాకులు తీసుకున్న వాళ్లొకరూ, భర్త పోయిన వాళ్లిద్దరూ, ఇరవై లోపు అమ్మాయిలు అయిదారుగురూ ఉన్నారు. మిగతా వారి వయస్సు ముప్పై పై మాటే. ఒకో కవర్లో ఒకో కథ ఉంది. అవన్నీ తిరగేస్తోంటే ఓ ఫొటో కన్పించింది. కరెంట్ షాక్ తగిలినట్లు అదిరిపడ్డాను.

అది రోజాది!

సంభ్రమంగా ఫోటోతో బాటున్న ఉత్తరం చదివాను. తన కుటుంబ పరిస్థితి వివరించింది.

అప్లికేషన్ తీసి ఆమె ముందుంచాను.

ఆమె మొహం కొంచెం పాలిపోయింది.

"అంటే..."

"ఆ ప్రకటన ఇచ్చింది నేనే !"

"ఏం డిసైడ్ చేశావ్ ?"

"నేనే అని తెలీక ముందు అప్లై చేశారు. తెలిశాక..."

"అప్లికేషన్‌లో మార్పులేదు. నీకేమైనా ఉంటే చెప్పు."

"భలేదానివే. కాలేజీ రోజుల్లో నా కలల రాణివి. ఊహల ఊర్వశివి. ఇప్పటికీ మరపురాని మధుర స్మృతివి. నా కోర్కెల గుర్రానికి రెక్కలు తగిలించి సవారీకి తీసుకొచ్చి బంగారు వరం ప్రసాదిస్తానంటే వద్దంటానా? తొలి ముద్దు రుచి చూపించిన దేవి మలి ముద్దు ఇస్తానంటే తొలగి పోతానా?"

ఆమె సిగ్గుల మొగ్గ అయ్యింది. చెక్కిళ్లు గులాబీ రేకులయ్యాయి.

"థాంక్స్ ఫర్ ద కామెంట్స్ !"

ఆమె కూడా శలవు పెట్టేసింది. వారం పది రోజులు ప్రేమ పక్షుల్లా సిటీ అంతా ఎగిరాం.

కఠిన వాస్తవంతో ఢీకొనాల్సిన సమయం వచ్చింది.

ప్రిన్సిపాల్ గారి మూడ్ బావుండగా చూసి రోజా, నేనూ మెల్లగా విషయం ప్రస్తావించాం.

"కలెక్టర్ని చేసుకోవాల్సిన దానివి ఓ క్లర్క్‌ని చేసుకుంటావా?" ఆమె నో క్షుద్ర పురుగుని చూసినట్టు చూస్తూ సూటిగా ప్రశ్నించారాయన.

"పరిస్థితుల కనుగుణంగా సర్దుకుపోవడమన్నది ప్రకృతిలోనే ఉంది." నిర్భయంగా చెప్పిందామె.

"నా పాఠాలు నాకు అప్పచెప్పకు" అంటూ నా వంక తిరిగి నిప్పులు కురిపించారు.

"ను వ్విలాంటి వెధవ్వేషాలేవో వేస్తావని పని గట్టుకుని మా ఇంటికొచ్చిన నాడే అనుమానించాను. ఛా! నువ్వు నా స్టూడెంటువని చెప్పుకోడానికే సిగ్గేస్తోంది. నువ్వేమిటో, నీ స్థితేమిటో, నీ తాహతేమిటో మర్చిపోయినందుకే క్లర్క్‌గా పడున్నావ్. మా గేటు బయట నిలబడే అర్హత కూడా లేని వాడివి. మా ఇంటల్లుడి అందలం ఎక్కాలని అర్రులు చాస్తావా? నీకెన్ని గుండెల్రా బద్మాష్. గెటప్ అండ్ గెట్ లాస్ట్ యూ మానర్లెస్ క్రీచర్..."

విపరీతంగా ఒగర్చేస్తున్నారు. బీపీ రెయిజ్ అయ్యిందేమోనని అనుమానం వచ్చింది. ఏం చెయ్యాలో తోచక ఆమె వంక చూశాను. వెళ్లిపొమ్మని కళ్లతో సైగ చేసింది. అయిష్టంగానే లేచి వస్తోంటే తోటలో గులాబీలు కన్పించాయి. ఆగి చూశాను. గులాబీ ప్రక్కనే ముళ్లు. ఆ ముళ్లు గులాబీలని రక్షిస్తే పర్లేదు - రక్షణ పేరుతో భక్షిస్తే?

నిట్టూర్చాను.

"గులాబీలను చూసి నిట్టూర్చొద్దు. గులాబీ పూలు వాడి రాలిపోవడానికే పుట్టాయి తప్ప కాయగా మారలేవు. ఈ రోజా ప్రేమకూడా అంతే!"

ఆమె కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి.

"అలా మాట్లాడొద్దు. నువ్వు 'ఊ' అను ఇప్పుడే ఎగరేసుకుపోతాను."

"తోటమాలిని తోసి రాజన్లేను. నన్ను క్షమించి మర్చిపో. ఓ ముద్దు నాకు తెలీకుండా నీలో తీయని ఆశల్ని రేకెత్తించింది. మలి ముద్దు వాటన్నిటినీ నిర్దాక్షిణ్యంగా తుడిచెయ్యాలి" అంటూ నా చెయ్యి అందుకుని ముద్దు పెట్టుకుంది రోజా.

నా కళ్ల నుంచి రెండు బొట్లు ఆమె తలమీద పడి ముక్కలయ్యాయి!